ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.03.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వేగంగా మారుతున్న ప్రపంచంలో కంటెంట్ విప్లవానికి భారత్ సారధ్యం వహిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.
2. యుక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణకు షరతులతో కూడిన సూత్రప్రాయ అంగీకారాన్ని రష్యా అధ్యక్షుడు తెలియజేశారు.
3. రంగుల పండుగ హోళి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
4. ముంబై బ్రాబోర్న్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు 47 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్ పై విజయం సాధించింది.

---------------------

**WAVES**

వేగంగా మారుతున్న ప్రపంచంలో భారత్ కంటెంట్ విప్లవానికి సారధ్యం వహిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. కథలను

చెప్పడంలో భారతీయులు సంప్రదాయాన్ని అత్యాధునిక సాంకేతికతతో మేళవించి స్టోరి టెల్లింగ్ ప్రక్రియలో దూసుకు వెళుతున్నారని వ్యాఖ్యానించారు. నిజమైన ప్రపంచీకరణ ఏ ఒక్క సత్యానికో లేక కథనానికో పరిమితం కాదని, వివిధ నేపథ్యాల, దేశాల ప్రజల విలక్షణతకు, వైవిధ్యానికి గుర్తని మంత్రి అన్నారు. అన్ని రంగాలకు చెందిన నూతన తరం సృజనకారులకు దృశ్య శ్రవణ వినోద శిఖరాగ్ర సదస్సు అద్భుతమైన వేదికగా నిలుస్తోందని సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

**--------------బైట్ అశ్విని వైష్ణవ్ ------------**

శరవేగంగా మారుతున్న ప్రపంచంలో భారత్ స్థానం ఎంతో విలక్షణమైందని పేర్కొన్నారు. బిలియన్ కి పైగా గల భారతీయుల వద్ద మొబైల్ ఫోన్లు ఉన్నాయని వీరంతా డిజిటలైజేషన్ ను సొంతం చేసుకున్నారని వ్యాఖ్యానించారు.

**--------------బైట్ అశ్విని వైష్ణవ్ ------------**

కార్యక్రమంలో పాల్గొన్న సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ప్రసంగిస్తూ పెరుగుతునన్న మీడియా, వినోద రంగాల్లో ప్రపంచం ఏకీకృతమయ్యే అవకాశాన్ని వేవ్స్ కల్పిస్తోందని అన్నారు. వేవ్స్ కార్యక్రమాల్లో భాగంగా నిన్న ఢిల్లీలో ఏర్పాటైన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జైశంకర్, అశ్వినీ వైష్ణవ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తదితరులు పాల్గొన్నారు.

**NEWSONAIR**

------------------------

**UKRAINE CEASEFIRE**

యుక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ షరతులతో కూడిన సూత్రప్రాయ అంగీకారాన్ని తెలియజేశారు. కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనకు ధన్యవాదాలు తెలిపిన పుతిన్, నిలకడైన శాంతి కోసం ఈ విషయంలో మరింత చర్చ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. యుక్రెయిన్ కాల్పుల విరమణ అవకాశాన్ని తన సైన్యాన్ని మరింత పటిష్ట పరిచేందుకు వినియోగించుకుంటుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. కుర్క్స్ ప్రాంతం నుండి యుక్రేన్ దళాలు ఎటువంటి పోరు లేకుండా వెనుతిరగడం గురించి పుతిన్ సందేహాలని వ్యక్తం చేశారు. నిన్న మాస్కోలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ప్రసంగించిన రష్యా అధ్యక్షుడు భారత్, చైనా, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా దేశాలు కూడా యుద్ధ సమాప్తి కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

**NSD**

---------------------------

**Holi**

రంగుల పండుగ హోళిని ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షోల్లాసాలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ అందరిలో ఉత్సాహాన్ని, సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. హోళి పండుగ చెడుపై మంచి గెలుపుకు, వసంత రుతువు ఆగమనానికి సూచన అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు ధన్కడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రజలకు హోళి పండుగ

శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపాలని ఐక్యత భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

**NSD**

---------------------------

**NAXALS SURRENDER**

చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో నిన్న 17 మంది నక్సలైట్లు లొంగి పోయారు. వీరిందరి పట్టివేతకు సంబంధించి ప్రభుత్వం గతంలో మొత్తం 24 లక్షల రూపాయలు నగదును బహుమతిగా ప్రకటించింది. లొంగిపోయిన నక్సలైట్లు మావోయిస్టు భావజాలం పట్ల నిరాశను వ్యక్తం చేశారని, అమాయకులైన గిరిజనుల పట్ల మావోయిస్టు సీనియర్ కేడర్లు అమానుషంగా ప్రవర్తిస్తున్నాయని వారు పేర్కొన్నట్లు బీజాపూర్ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. నియాసెల పేరిట భద్రత దళాలు, పాలన యంత్రాంగం చేపట్టిన సంక్షేమ పథకం పట్ల వారు విశ్వాసం వ్యక్తం చేశారని జితేంద్ర కుమార్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**బ్రేక్**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని తాజావార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్ ను సబ్‌స్క్రైబ్ చేయండి.

----------------------------

**MEETING**

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మార్చి 22న చెన్నైలో జరిగే సమావేశానికి ఆహ్వానిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ రాసిన లేఖను తమిళనాడు మంత్రి కె.ఎన్. నెహ్రూ నేతృత్వంలోని డిఎంకె పార్టీ ప్రతినిధి బృందం అందజేసిన తర్వాత రేవంత్ రెడ్డి ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని అంటూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

---------------**బైట్**-----------

నియోజకవర్గాల విభజనపై చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చిందని కూడా ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**DESK**

-----------------------

**YOGA MAHOTSAV**

ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21 వ తేదీన నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వంద రోజుల కౌంట్ డౌన్ గా నిన్న న్యూఢిల్లీలో యోగా మహోత్సవ్-2025 ను కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వంద రోజుల్లో దేశవ్యాప్తంగా 10 ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు 10 వేల ప్రదేశాలలో యోగా సంగమం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలియజేస్తూ......

**బైట్ - ప్రతాపరావు జాదవ్**

**NSD**

---------------------------

**US-BIRTHRIGHT**

పుట్టుకతో వచ్చే పౌరసత్వ హక్కుపై తమ ప్రభుత్వం విధించిన ఆంక్షలను, న్యాయ పోరాటం తేలేంత వరకు తాత్కాలికంగానైనా అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశ సుప్రీం కోర్టును అభ్యర్థించారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తల్లితండ్రుల పిల్లలు ఫిబ్రవరి 19 తరువాత పుట్టిన వారైతే వారికి జన్మతః లభించే పౌరసత్వ హక్కును రద్దు చేసే విధానపరమైన ప్రతిపాదనను ట్రంప్ ప్రవేశపెట్టారు.  కాగా మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ లోని దిగువ కోర్టులు ప్రభుత్వ ఉత్తర్వును అడ్డుకున్నాయి. కేసు ఇప్పుడు అమెరికా సుప్రీం కోర్టు ముంగిట ఉంది.

**NSD**

---------------------------

**CBSE**

హోలీ పండుగ వేడుకలు రేపు కూడా కొనసాగుతున్నప్పటికీ, రేపు జరగవలసిన పన్నెండో తరగతి హిందీ పరీక్షలు యధావిధిగా జరుగుతాయని సీబీఎస్సీ స్పష్టం చేసింది. అయితే రేపు పరీక్షకు హాజరు కాలేని వారు మార్చి 15న నిర్వహించే క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించే ప్వరీక్షకు హాజరు కావచ్చని సీబీఎస్సీ ప్రకటన తెలియజేసింది.

**NSD**

---------------------------

**CRICKET-WPL**

ముంబై బ్రాబోర్న్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు గుజరాత్ జెయింట్స్ పై 47

పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ముంబై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోరును సాధించింది. జవాబుగా రంగంలోకి దిగిన గుజరాత్ జెయింట్స్ 19.2 ఓవర్లలో కేవలం 166 పరుగులు మాత్రమే చేయడంతో ముంబై జట్టును విజయం వరించింది. రేపు జరిగే ఫైనల్స్ లో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడుతుంది.

**NSD**

---------------------------

**BADMINTON - ALL ENGLAND OPEN**

ఇంగ్లాండ్ బర్మింగ్ హామ్ లో జరుగుతున్న ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ ఛాంపియన్ షిప్ బ్యాడ్మింటన్ పోటీల్లో మన క్రీడాకారుణులు ట్రీసా జాలీ, గాయత్రి గోపిచంద్ లు మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించారు. దక్షిణ కొరియాకు చెందిన కాంగ్ హి యాంగ్, కిమ్ హై జాంగ్ జంటపై వారు 15-21, 21-18, 21-18 పాయింట్ల తేడాతో విజయాన్ని సాధించారు. అంతకు ముందు జరిగిన పురుషుల సింగిల్స్ 16వ రౌండ్ లో భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్ ఇండోనేషియా కు చెందిన డిఫెండింగ్ జొనాథన్ క్రిష్టిపై 21-13, 21-10 పాయింట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ రోజు జరిగే క్వార్టర్ ఫైనల్స్ లో లక్ష్యసేన్ చైనా ఆటగాడితో ఆడతారు.

**NSD**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------

**WAVES**

External Affairs Minister Dr S Jaishankar has said that the world is already witnessing economic and political rebalancing and now moving to its technology and cultural facets. He highlighted how India is driving a content revolution, blending tradition with technology to shape global storytelling. He was addressing a session in New Delhi this evening on World Audio Visual and Entertainment Summit WAVES which will be hosted in Mumbai in May this year. Dr Jaishankar said, real globalisation is not about a single narrative or one truth; it is about capturing the enormous diversity of the people in the planet. He said that storytelling and entertainment have always shaped society's self-image and culture, influencing how it is nurtured and passed to future generations. Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, this platform is for new-age creators who come from all walks of life to be able to create something of very high value. Mr Vaishnaw said, that is the basic concept of WAVES. He said, the world is rapidly changing and India has a very unique position. He said, the country has more than a billion people who have access to mobile phones and people have adopted to digitalisation. Minister of State for Information and Broadcasting Dr L Murugan said that WAVES is a global platform for synergetic approach on rising media and entertainment sector. Maharashtra Chief Minister Devendra Fadnavis said, WAVES platform represents a vital step towards shaping the future of media and entertainment on a global scale.

**Holi**

On the eve of Holi, celebrations have begun nationwide with colors, music, and festive joy. President Droupadi Murmu has conveyed her greetings to citizens on the eve of Holi. In her message, she stated that Holi, the festival of colors, brings happiness and enthusiasm. Vice President Jagdeep Dhankhar has also extended his greetings to the nation on the eve of this vibrant festival. In his message, he emphasized that Holi marks the triumph of good over evil and the arrival of spring, symbolizing new beginnings and fresh perspectives. Prime Minister Narendra Modi wished the people on the occasion of Holi as well. In a social media post, he expressed that this festival, filled with joy and happiness, will bring new enthusiasm and energy into everyone’s lives while also strengthening the colors of unity among the countrymen.

**CBSE**

The Central Board of Secondary Education (CBSE) has said that the Class 12 examinations scheduled to be held on Saturday, will be conducted as planned despite extended Holi celebrations across various parts of the country. The board, in a statement, said that the Class 12 examination for Hindi Core and Hindi Elective subjects will be held on the scheduled date. It added that students who are unable to attend the examination on 15th March will be given an opportunity to appear in the special examination conducted for students participating in national or international-level sports events.

**VISHNU** **MP-II**
**14.03.2025**

**BADMINTON - ALL ENGLAND OPEN**

In badminton, India's Treesa Jolly and and her partner Gayatri Gopichand have advanced to the Women's Doubles Quarterfinals of the All England Open Championships in Birmingham, England last evening. The Indian duo secured their spot with a hard-fought victory over South Korea's Kong Hee-yong and Kim Hye-jeong, 15-21, 21-18, 21-18. Treesa and Gayatri will next face the Chinese pair of Tan Ning and Liu Shengshu in the quarterfinals this evening.

Earlier, star Indian shuttler Lakshya Sen also reached the quarterfinals of the tournament. He delivered a dominant performance in the Men's Singles Round of 16, defeating defending champion Jonatan Christie of Indonesia, 21-13, 21-10. Sen will now take on China's Li Shifeng in the quarterfinals today.

**<><><> NET/0433 HRS**

**SKS NP-II 13.03.2025**

**US-BIRTHRIGHT**

In US, The Trump administration has asked the Supreme Court to allow restrictions on birthright citizenship to partly take effect while legal fights continue.

The policy, signed by President Trump early in his second term, denies citizenship to children born after February 19 if their parents are in the U.S. illegally. It also prevents government agencies from issuing or accepting documents recognizing their citizenship.

Earlier, Lower courts in Maryland, Massachusetts, and Washington blocked the order, and three appeals courts rejected the administration's requests. Now, the case is before the Supreme Court.<>

**MAYUR/PTI/0120 HRS**

**SKS NP-II 13.03.2025**

**CRICKET-WPL**

In the Women's Premier League Cricket, Mumbai Indians stormed into the final after a dominant 47-run victory over Gujarat Giants in the Eliminator at Brabourne Stadium, tonight. With this win, Mumbai Indians set up a thrilling title clash against Delhi Capitals on Saturday.

Batting first on a fresh pitch, Mumbai posted a massive 213 for 4,

with the help of brilliant knocks from Hayley Matthews 77 runs, Nat Sciver-Brunt 77 runs and a quickfire 36 runs by captain Harmanpreet Kaur.

In the chase, Gujarat Giants faltered despite some resistance from Danielle Gibson and Phoebe Litchfield. Hayley shone with the ball too, taking 3 wickets, while Amelia Kerr, Nat Sciver-Brunt, and Shabnim Ismail also contributed with wickets. Gujarat Giants were bowled out for 166 runs in 19.2 overs.

Mumbai Indians's victory sets up a rematch of the 2023 WPL final against Delhi Capitals, as they look to claim another title at home on Saturday.<>

**MAYUR/NET/0000 HRS**

**SKS NP-II 13.03.2025**

**UKRAINE CEASEFIRE**

Russian President Vladimir Putin has expressed conditional support for a US proposed 30-day ceasefire in Ukraine, emphasizing the need for detailed discussions to ensure it leads to lasting peace. In a news conference in Moscow today, Putin highlighted concerns about potential violations of the truce and the possibility of Ukraine using the ceasefire period to mobilize and rearm its forces. Putin also noted that while the US has persuaded Ukraine to accept the ceasefire, Ukraine's interest stems from the current battlefield situation, particularly regarding Ukrainian troops in Russia's Kursk region. He questioned whether these troops would withdraw without conflict.

Putin also expressed gratitude to US President Donald Trump for his attention to resolve the conflict and acknowledged the efforts of leaders from India, China, Brazil, and South Africa in seeking to end the hostilities. He reiterated Russia's stance against involving NATO member countries as peacekeepers to monitor any potential truce.<>

**MAYUR/NET/PTI/2322 HRS**

**SKS NP-I 13-03-2025**

**NAXALS SURRENDER**

Seventeen Naxalites, nine of them collectively carrying cash rewards of Rs 24 lakh on their heads, surrendered in Chhattisgarh's Bijapur district today. A senior police official said, the cadres, including a couple, turned themselves in before senior police and Central Reserve Police Force (CRPF) officials in Bijapur. Bijapur Senior Superintendent of Police Jitendra Kumar Yadav said, the surrendered Naxalites cited disappointment with the hollow and inhuman Maoist ideology, exploitation of innocent tribals by senior cadres and increasing influence of security forces. They were also impressed with the 'Niya Nellanar' (your good village) scheme under which security forces and administration have been striving to provide basic amenities and carry out development works in interior areas, he said. All the surrendered Naxalites were active in different capacities in the Gangaloor area committee of the outlawed Maoist organisation, he said. Six of the surrendered cadres carried a bounty of Rs 1 lakh each on, he said. District Reserve Guard, Bastar Fighters, Special Task Force, CRPF and its elite unit CoBRA (Commando Battalion for Resolute Action) played a crucial role in the surrender of these Naxalites, Yadav said.<>
**NET/0257 HRS**

**YOGA MAHOTSAV**

Union Ayush Minister Prataprao Jadhav today inaugurated Yoga Mahotsav- 2025 in New Delhi, to mark the 100 day countdown to 11th International Yoga Day, which will be held on 21st June across the globe. On the occasion, the Minister also announced that within 100 day ten significant events will be organised in different parts of the country. He added, under these events, Yoga Bandhan, a Yoga exchange program with 10 partner countries will be conducted. Mr. Jadhav informed that Yoga Sangam program will be organised at 10 thousand locations in the country.

**[SB- Prataprao Jadhav-SENT TO GNR]**

Highlighting Yoga and its global impact, the Minister said that today 30 Crore people practise Yoga in the world. He added that Yoga has immensely benefited people.

**<u>MEETING:</u>** Chief Minister Revanth Reddy termed the delimitation exercise as a ‘limitation for the South India’ and labelled it as a conspiracy against the Southern States. He expressed the views after a delegation of the DMK party led by Tamil

Nadu Municipal Administration Minister K.N. Nehru handed over a letter written by Tamil Nadu Chief Minister M.K. Stalin inviting him for a meeting on March 22nd in Chennai to discuss the delimitation exercise and the fear of South being reduced to a few seats. Revanth Reddy said that Central Government's 'conspiracy' should be exposed and thwarted. The Chief Minister assured he would attend the meeting with Congress party high command's permission, The Chief Minister also said Telangana government has called for an all-party meeting to discuss the delimitation of the constituencies.